## 15-12-2011 సమ్మె విజయవంతం - రెడ్ సెల్యూట్స్

# సమ్మె అవసరమా? సమ్మె వల్ల ఏం సాధించబడింది?

విఆర్ఎస్ అమలును ఆపాలనీ, బిఎస్ఎన్ఎల్‌లో విలీనం కాని ఐటిఎస్‌లను డిఓటికి పంపివేయాలనీ, పరికరాల కొనుగోళ్ళు వెంటనే చేపట్టాలనీ, గ్రామీణప్రాంత సర్వీసుల నిర్వహణకుగానూ బిఎస్ఎన్ఎల్‌కు పరిహారం కల్పించాలనీ, బిడబ్ల్యుఏ స్పెక్ట్రమ్ లైసెన్సు ఫీజులు తిరిగి చెల్లించాలనీ, 78.2% డి.ఎ. విలీనంపై వేతనాల స్థిరీకరణ చేయాలనీ బిఎస్ఎన్ఎల్‌లోని అన్ని యూనియన్లూ, అసోసియేషన్లూ 15.12.2011న ఒకరోజు సమ్మె చేశాయి. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా 90% పైగా పాల్గొన్నారు. ఈ సమ్మెలో ప్రభుత్వ తొత్తులైన ఒక యూనియన్ పాల్గొనలేదు. అయినా సమ్మె విజయవంతం అయింది.

**సమ్మె అవసరమా?**

బిఎస్ఎన్ఎల్‌కు ఇస్తామన్న యాక్సెస్ డెఫిసిట్ ఛార్జీల రద్దు, గ్రామీణ ప్రాంత సర్వీసుల పరిహారం రద్దు, యుఎస్ఓ ఫండు నుండి రావాల్సిన పరిహారాల కుదింపులో ఏటా బిఎస్ఎన్ఎల్‌కు ప్రభుత్వం 20,000 కోట్లు ఎగవేస్తోంది. పరికరాల సరఫరాకు అడ్డంకుల వల్ల బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి ఆటంకాలు కల్పిస్తోంది. వీటన్నింటి వల్ల బిఎస్ఎన్ఎల్ ఆదాయం తగ్గిపోయి నష్టాలు వస్తున్నాయి. కాగా నష్టాలకు ఉద్యోగులకు సాకుగా చూపి విఆర్ఎస్ పేరుతో ఇంటికి పంపాలని చూస్తోంది. బిఎస్ఎన్ఎల్ ప్రైవేటీకరణకు అడ్డుగా వున్న ఉద్యోగ సంఘాల బలం తగ్గించి ఆ తర్వాత ప్రైవేటీకరించే కుట్రలో భాగంగా ఇదంతా ప్రభుత్వం/మేనేజ్‌మెంట్ చేస్తున్నాయి. బిఎస్ఎన్ఎల్‌లో విలీనం కాని ఐటిఎస్ అధికారులను దొడ్డిదారిన తిరిగి బిఎస్ఎన్ఎల్‌లో ఉంచాలని చూస్తోంది.

ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా కల్గిస్తున్న ఈ నష్టాలకు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులను బలి కాకుండా కాపాడాలంటే సమ్మె అనివార్యం.

బిఎస్ఎన్ఎల్‌లోని ఆస్తులను కారుచౌకగా కొట్టేయాలని ప్రయత్నం చేస్తున్న ప్రైవేటు టెలికం కంపెనీలను సమర్థింపుగా ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఎదుర్కోవాలంటే సమ్మె అనివార్యమయింది.

**సమ్మె వల్ల ఏం సాధించబడింది?**

గతంలో జాయింట్ యాక్షన్ కమిటీ పేరుతో అన్ని యూనియన్లూ, అధికారుల సంఘాలూ కలిసి సమ్మె చేయడం వల్ల బిఎస్ఎన్ఎల్‌లో పెట్టుబడుల ఉపసంహరణ జరపాలని ప్రభుత్వం, మేనేజ్‌మెంట్లు 2008, 2009, 2010 సం॥లో చేసిన ప్రయత్నాలను త్రిప్పికొట్టగలిగాం. 11.7.2007 నాటి సమైక్య సమ్మె వల్ల 2.25 కోట్ల జిఎస్ఎం పరికరాల టెండరు సాధించగలిగాం.

1.1.2007 నుండి పెరిగిన ఐడిఏ వేతనాలపై పెన్షను సాధించగలిగాం.

మొదట్లో 10.10.2011న సమ్మె చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతిపాదించి సమ్మె నోటీసు జారీ చేసింది. దీనికి స్పందించిన ప్రభుత్వం ఈ క్రింది అంశాలపై సానుకూలంగా స్పందించింది.

**బిఎస్ఎన్ఎల్ చెల్లించాల్సిన పెన్షను కంట్రిబ్యూషన్ నిజవేతనాలపై చెల్లించే ఉత్తర్వులు జారీ**

పెన్షను కంట్రిబ్యూషన్ స్కేలు మ్యాగ్జిమం పై 10%గా లెక్కగట్టి బిఎస్ఎన్ఎల్ ఇప్పటిదాకా డిఓటికి చెల్లిస్తోంది. స్కేలు మ్యాగ్జిమం పై కాకుండా నిజ వేతనాలపై 10%గా ఈ రూలును మార్చాలని జెఏసి డిమాండ్ చేసింది. దీనికి అంగీకరించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**గ్రామీణ ప్రాంత సర్వీసుల నిర్వహణకు పరిహారం చెల్లింపునకు అంగీకారం**

గ్రామీణ ప్రాంత సర్వీసుల నిర్వహణ రూపేణా బిఎస్ఎన్ఎల్‌కు ఏటా 10,000 కోట్ల నష్టం వస్తోంది. గత సంవత్సరం వరకు ఏటా 2000 కోట్లు డిఓటి చెల్లించేది. ఈ సంవత్సరం నుండి ఈ మొత్తాన్ని కూడా చెల్లించటం మానివేశారు. సమ్మెకు స్పందించిన ప్రభుత్వం గ్రామీణ ప్రాంత సర్వీసుల నిర్వహణకు కొంత పరిహారాన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చింది.

**బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ యాక్సెస్ స్పెక్ట్రమ్ ఛార్జీల రుసుం తిరిగి చెల్లింపు**

బిడబ్ల్యుఏ స్పెక్ట్రమ్‌ను బిఎస్ఎన్ఎల్ సరెండరు చేసిన కారణంగా స్పెక్ట్రమ్ ఛార్జీలుగా బిఎస్ఎన్ఎల్ చెల్లించిన రూ. 8500 కోట్లనూ తిరిగి చెల్లించాలని జెఏసి డిమాండ్ చేసింది. ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది.

**పరికరాల సరఫరాకు అంగీకారం**

పరికరాల సరఫరాలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించి త్వరలోనే పరికరాల సరఫరా చేయడానికి మేనేజ్‌మెంటు హామీ ఇచ్చింది.

సమైక్య పోరాటాల వల్లనే సంస్థను కాపాడుకోగలమని అనుభవాలు తెలియజేస్తున్నాయి. కనుకనే రాబోయే పోరాటాలకు సమాయత్తం కండి.

తేది: 17-12-2011

హైదరాబాద్

**బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్**

**ఆంధ్రప్రదేశ్ సర్కిల్**